



# పగిలిన కప్పు

**డానీ - బల్గేరియా**

**సంపాదకుని సందేశం : ఈ వారం మిషన్ పొలపు కథ**

బల్గేరియా రాజధానియైన సోఫియాలో ఉన్న కలర్‌ఫుల్ హోప్ అనే సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ కిండర్ గార్టెన్ గురించినది. ఈ త్రిమాసం యొక్క 13వ సబ్బాతు కానుకలలో కొంత భాగం కలర్ఫుల్ హోప్ అనే ఈ సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ కిండర్ గార్టెన్‌కు వినియోగించబడినది. ఈ కానుకలను క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ కానుకలు అని కూడా పిలుస్తారు.

డానీకి కేవలం ఒక సంవత్సరం తొమ్మిది నెలల వయస్సు ఉన్నప్పుడు, ఆమె తల్లి ఆమెను బల్గేరియాలోని సోఫియాలో ఉన్న సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ కిండర్గార్టెన్కు తీసుకువచ్చింది. డానీ తల్లి గర్భవతి, ఆమె రెండవ బిడ్డకు జన్మనివ్వబోతోంది, మరియు ఆమెకు చిన్నారి డానీని చూసుకోవడానికి సహాయం చేసేవారు అవసరం.

తల్లి సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ కాదు. ఆమె వేరొక క్రైస్తవ సంస్థకు చెందినది--- సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ కిండర్ గార్టెన్ ఉపాధ్యాయులు డానీ యేసును ప్రేమించేలా పెరగడానికి సహాయం చేస్తారని ఆమె విశ్వసించింది. డానీకి కిండర్ గార్టెన్లోని ఉపాధ్యాయులు మరియు అక్కడ విన్న బైబిల్ కథలు బాగా నచ్చాయి. డానీ తల్లి మరియు మిగిలిన కుటుంబ సభ్యులు కూడా త్వరగా ఆ కిండర్ గార్టెన్‌ను మరియు అక్కడ పని చేయుచున్న సిబ్బందిని ఇష్టపడటం మొదలుపెట్టారు. డానీ తల్లిదండ్రులు, తాతయ్య, నానమ్మ, మామయ్యలు మరియు అత్తయ్యలు సోషల్ మీడియాలో ఆ కిండర్ గార్టెన్‌కు పెద్ద అభిమానులుగా మారారు, ఎల్లప్పుడూ కిండర్ గార్టెన్ పోస్టులను లైక్ చేస్తూ మరియు కామెంట్ చేస్తూ ఉండేవారు.

ఒక రోజు, డానీ తల్లి ఒక అసాధారణమైన అభ్యర్థనతో కిండర్ గార్టెన్ కు వచ్చింది. “డానీ పుట్టినరోజు వేడుక జరపడం కోసం ఒక స్థలాన్ని కనుగొనడంలో మాకు సహాయం చేస్తారా? మేము చాలా మంది అతిథులను ఆహ్వానించాలను కుంటున్నాము కాబట్టి మాకు ఒక పెద్ద వేదిక కావాలి” అని డానీ తల్లి అడిగింది. కిండర్ గార్టెన్ ఉపాధ్యాయులు అందుకు సహాయం చేయడానికి అంగీకరించారు, డానీ కుటుంబం చివరికి బల్గేరియాలోని సెవెంత్ డే ఎడ్వెంటిస్ట్ చర్చి యొక్క ప్రధాన కార్యాలయంలో వేడుకను నిర్వహించారు. ఒక్కసారి ఊహించండి -వేరొక శాఖకు చెందిన భక్తిగల క్రైస్తవ కుటుంబం, సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ చర్చి ప్రధాన కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో తమ చిన్నారి పుట్టినరోజును జరుపుకుంటున్నారు!

కిండర్ గార్టెన్ ఉపాధ్యాయులు ఈ ప్రత్యేక వేడుకను నిర్వహించడంలో సహాయపడ్డారు మరియు అతిథులకు యేసు ప్రేమను గుర్తుచేయడానికి అనేక ఆధ్యాత్మిక అంశాలను చేర్చారు.డానీ పుట్టుకదిన వేడుకకు హాజరైన పిల్లలు, తల్లిదండ్రులు, తాత అమ్మమ్మలు, మామయ్యలు, అత్తయ్యలు ఆనందపడ్డారు మరియు ఆ కార్యక్రమం అందరినీ ఎంతగానో ఆకట్టుకొనెను.ఆ తర్వాత, డానీ కుటుంబం ఎలెన్ వైట్ రచించిన " యుగయుగాల ఆకాంక్ష" అనే పుస్తకంతో సహా సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ పుస్తకాలను చదవడం ప్రారంభించింది.

కాలక్రమేణా, డానీ పెద్దదై, కిండర్ గార్టెన్ పూర్తి చేసి మొదటి తరగతిలో చేరింది. అయినప్పటికీ, ఆమె కుటుంబం కిండర్ గార్టెన్ ఉపాధ్యాయులతో సన్నిహిత సంబంధాన్ని కొనసాగించారు. వారు బైబిల్‌ను ఒక కొత్త దృక్పథంతో చూస్తూ అధ్యయనం చేస్తున్నారు.డానీ కిండర్ గార్టెన్ విడిచిపెట్టిన ఒక సంవత్సరం తర్వాత, ఆమె తల్లి రాత్రి 10:00 గంటలకు కిండర్ గార్టెన్ వ్యవస్థాపకురాలికి ఒక అత్యవసర అభ్యర్థనతో ఫోన్ చేసింది."డానీ తన కప్పును పగలగొట్టింది," ఆమె చెప్పింది. "ఆమె చాలా కలత చెంది ఏడుస్తోంది. మీరు సహాయం చేయగలరా?"

కిండర్ గార్టెన్లో చేరిన ప్రతి బిడ్డకు, వారి పేరు చెక్కబడిన ఒక గాజు కప్పుతో పాటు, కిండర్ గార్టెన్ వ్యవస్థాపకురాలైన మరియా స్వయంగా గీసిన ఒక చిత్రం కూడా లభిస్తుంది. పిల్లలు ఈ కప్పులను ఎంతో విలువైన ఆస్తులుగా భావిస్తారు, మరియు కిండర్ గార్టెన్ నుండి పట్టభద్రులైనప్పుడు, వారు తమ కప్పులను ఇంటికి తీసుకువెళతారు. కిండర్ గార్టెన్తో ఆమెకున్న అనుబంధానికి గుర్తుగా మరియు ఆమె ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమించే ఆ కప్పును డానీ పగలగొట్టింది.

మరియా వెంటనే డానీ కొరకు ఒక కొత్త కప్పును కొరియర్ ద్వారా డానీ ఇప్పుడు నివసిస్తున్న నగరానికి పంపింది. ఆమె ఆ ప్యాకేజీలో కొన్ని క్రైస్తవ పుస్తకాలను కూడా పంపించింది."పిల్లల మనసులపై దేవుడు వేసే ముద్రను మేము చూస్తున్నాము," అని మరియా చెప్పింది. డానీ మరియు ఆమె కుటుంబం కోసం దేవుడు తదుపరి ఏమి ప్రణాళికలు వేస్తాడో చూడటానికి ఆమె ఆత్రుతగా ఎదురుచూస్తున్నది.

ఈ త్రిమాసం యొక్క 13 వ సబ్బాతు కానుకల లో కొంత భాగం, సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ చర్చి వారి కలర్ఫుల్ హోప్ కిండర్ గార్టెన్‌ను అద్దె భవనం నుండి సోఫియాలోని సొంత భవనంలోకి మారడానికి వినియోగించబడును. ఈ కిండర్ గార్టెన్‌ను వచ్చే పిల్లలలో సగానికంటే ఎక్కువ మంది సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ చర్చిలో సభ్యులు కారు కొందరు దేవుడిని నమ్మరు. బల్గేరియాలో జీవితాలను మార్చే ఈ ప్రాజెక్టుకు ధారాళంగా మీరు అందిస్తున్న కానుకలను బట్టి మీకు కృతజ్ఞతలు